విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

అక్కచెల్లెమ్మల సంక్షేమమే ధ్యేయం: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగడుగున ద్వాక్రా మహిళలను మోసం చేశారునేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి మూడు విడతలుగా ఆసరా నిధులను విడుదల చేశారు.. నెల్లూరు రూరల్ లో సమర్ధవంతమైన వ్యక్తి ఆదాల ప్రభాకర్ రెడ్డిఆసరా సంబరాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోవిడ్ లాంటి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ద్వాక్రా అక్క చెల్లెమ్మలకు వైయస్సార్ ఆసరా నిధులను క్రమం తప్పకుండా విడుదల చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్ లో బుధవారం జరిగిన వై.యస్.ఆర్.ఆసరా సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మతో కలిసి ఆయన ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ ఆసరా కింద 16.93 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుత. ప్రతి మహిళా ఆర్థికంగా నిలదొక్కుకొని మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలన్నదే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం.ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా, వైయస్సార్ ఆసరాతో ద్వాక్రా మహిళలను ఆదుకుంటున్నారు.గతంలో ద్వాక్రా మహిళలకు ఇచ్చిన ఏ హామీని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకోక మోసం చేశాడు.హామీలు ఇవ్వడం తప్ప..ఇచ్చిన హామీలను నిలబెట్టుకోని వ్యక్తి చంద్రబాబు అధికారం కోసం చంద్రబాబు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మవద్దు దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నాంమహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో వృద్ధాప్య, వితంతు పింఛన్లకు ఇచ్చే ప్రతినెలా నగదును 2,750కు పెంచామన్నారు. విద్యార్థులను ఆదుకునేందుకు అమ్మ ఒడి దగ్గరనుంచి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాంనెల్లూరు రూరల్ లో ఎవరున్నా లేకపోయినా,ఆ లోటు రానీయకుండా సమర్థవంతమైన నాయకుడిగా ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు.నెల్లూరు రూరల్ కు సంబంధించి ఏ సమస్య ఉన్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తనదైన కార్యదక్షతతో వాటిని పరిష్కరిస్తారన్న నమ్మకం, దీమా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి మహిళ అండగా నిలిచి 2024 ఎన్నికల్లోఅఖండ విజయాన్ని సాధించేలాఆశీర్వదించాలి. కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు.

సొంత జిల్లాలో ధాన్యం కొనుగోలు వెబ్ సైట్ ఓపెన్ చేయించలేని మంత్రి ధరలను అమాంతంగా పెంచేశారా?
-మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు జిలకర, 1010 రకాల ధాన్యాన్ని కొనుగోలు చేసే దిక్కులేక రైతులు అల్లాడుతుంటే మీకు పట్టదాడబ్బాలు కొట్టించుకోవడం మాని రైతుల కష్ట నష్టాలపై దృష్టి పెట్టండి.. అవినీతి బండారం బయట పడుతుందనే ఇరిగేషన్ శాఖలో మేం కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా కాకాణి అడ్డుకుంటున్నాడు..నెల్లూరులోని టీడిపి జిల్లా కార్యాలయంలో మీడియాతో పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. జిల్లాలో మొదటి పంటగా సాగుచేసిన ఆర్ఎన్ఆర్, బీపీటీ రకాల ధాన్యానికి దేవుడి దయతో మంచి ధర లభించింది. కర్ణాటక, తమిళనాడు నుంచి వ్యాపారులు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర కన్నా ఎక్కువగా పుట్టి రూ.20 వేలు వరకు కొనుగోలుచేయడం సంతోషంఅంతర్జాతీయ స్థాయిలో పంటలు ఎక్కువగా పండించే పలు దేశాల్లో సంభవించిన వరదలు, కరువులు ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో ధరలు పెరిగాయి..కానీ కాకాణి మంత్రి అయ్యాడంట..ధరలు పెరిగిపోయాయంట. ఈ ధరలను ఆయనే పెంచినట్టు డబ్బా కొట్టించుకుంటున్నాడు ప్రస్తుతం జిల్లాలో నెల్లూరు జిలకర, 1010 రకాల ధాన్యాన్ని పుట్టి రూ.13వేలు14 వేలకే అడుగుతున్నారు వ్యవసాయ శాఖ మంత్రికి ధరలు పెంచేంత శక్తి ఉంటే నెల్లూరు జిలకర, 1010 రకాల ధాన్యాన్ని ఎందుకు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయించలేకపోతున్నాడు. మొదటి పంటలో జిల్లా వ్యాప్తంగా 18 లక్షల టన్నుల దిగుబడి వస్తుంటే 1.42 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు224 కొనుగోలు కేంద్రాలు తెరుస్తామని అధికారులు ఆర్బాటం చేశారు. ఈ రోజుకీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవలేదుగింజకొనుగోలుచేయలేదు.కొనుగోళ్లకు సంబంధించి వెబ్ సైట్ ను ఇప్పటికి ఓపెన్ చేయలేదు రైతు భరోసా కేంద్రానికి రైతులు వెళ్లి తమ వద్ద ధాన్యం ఉన్నాయని చెబితే చాలంట..వాళ్లే గోతాలు తెచ్చుకుని, హమాలీలను వాళ్లే తీసుకొచ్చి, ట్రాన్స్ పోర్టు ఖర్చులు వాళ్లే భరించి ధాన్యం తీసుకెళ్లి వారంలో ఖాతాలో డబ్బులు వేస్తారంట...ఇవి సాక్షాత్తు సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటలు ఇవన్నీ జరగడానికి అసలు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ఎక్కడుందిపొరుగు రాష్ట్రం తెలంగాణలో రైతు వద్ద ఎన్ని టన్నుల ధాన్యం ఉన్నా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు. తెల్లారే రైతు ఖాతాలో డబ్బులేస్తున్నారు ఏపీలో 2022-23లో 74 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసి ఇప్పటికి 35 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు..పక్కన తెలంగాణలో ఈ పంటకే 70 లక్షల టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేసేశారు. మా ప్రభుత్వ హయాంలో ఎకరా వరిసాగుకు పెట్టుబడి రూ.20 వేలు లోపు అవుతుంటే, ఈ రోజు రూ.35 వేలు దాటిపోయిందన్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేయలేదు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు జగ్జీవన్ రామ్
- జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మనాథ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశ స్వాతంత్ర్య ఫలాలు అన్నీ వర్గాల ప్రజలకు అందాలన్న లక్ష్యంతో, సమ సమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు డా. బాబు జగ్జీవన్ రామ్ అని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మనాథ్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ లోని తిక్కన భవన ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి జేసీ ఆర్. కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఫలాలు అన్నీ వర్గాల ప్రజలకు అందాలన్న లక్ష్యంతో, సమసమాజ స్థాపన కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు డా. బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఏ శాఖలో పనిచేసినా ఆ శాఖకు వన్నె తెచ్చిన మహనీయులు డా. బాబు జగ్జీవన్ రామ్ అని, వారు కేంద్ర మంత్రి వర్గంలో ఒక్క ఆర్థిక శాఖ మినహాయించి మిగిలిన ప్రధాన శాఖలన్నీ నిర్వర్తించాయన్నారు. కేంద్ర కార్మిక శాఖామంత్రి గా పనిచేసిన సమయంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు, కార్మికుల ఉద్యోగ భద్రతకు కృషి చేశారన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖామంత్రిగా పనిచేసిన సమయంలో ఆహార సంస్కరణల తీసుకువచ్చి హరిత విప్లవానికి నాంధి పలికారని, అలాగే రక్షణ శాఖామంత్రిగా పనిచేసిన సమయంలో బంగ్లాదేశ్ ఏర్పాటు కావడానికి కారకులు అయ్యారని ఆయన చెప్పారు.బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాన్యమైన కుటుంబంలో జన్మించి దేశానికే ఉప ప్రధానిగా పనిచేసిన వ్యక్తి అని అన్నారు. కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చేపట్టిన అన్నీ పదవులకు వన్నె తెచ్చిన మహనీయులు, వారు తీసుకొచ్చిన సంస్కరణల వల్లనే నేడు అణగారిన వర్గాల హక్కుల పరిరక్షకునిగా డా. బాబు జగ్జీవన్ రామ్ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో పనిచేసి ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచా లకులు వెంకట య్య, ఎపిఎంఐపి పీడీ శ్రీనివాసు లు, వివిధ దళిత సం ఘాల నాయకులు మురళి, కుడుముల సుబ్బా రావు బాల చెన్నయ్య, ప్రసన్న గణపతి, సుబ్బయ్య,పల్లం వెంకటయ్య, మోహన్ అంబేద్కర్, పెంచల య్య, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రతినిధులు విజయ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బా రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనక దుర్గా భవానీ, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ వర ప్రసాద్, డిసిహెచ్ ఎస్.రమేష్ నాథ్,దళిత సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు జగజ్జీవన్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల కేంద్రములోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం,సమానత్వం కోసం పోరాడిన యోధుడు, స్వాతం త్రం సమర యోధుడు,సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త, భారతీ య మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించామని మండల అభివృద్ధి అధికారి వీర్రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యల య సీనియర్ అసిస్టెంట్ చంద్ర శేఖర్,మండల సచివాలయల జెసిఎస్ కన్వీనర్ డి.ఎల్.నారా యణ రెడ్డి, సచివాలయకన్వీ నర్ మాదమాల పిచ్చిరెడ్డి, మా జీ ఎంపిపి ఇసుళ్ళ సూర్య ప్రకా ష్ యాదవ్,ముచ్చిళ్ళ మణి, గణేష్ రెడ్డి, బాబా పాల్గొన్నారు.

పొట్టేపలెం కలుజు వద్ద నిరసన

విశాలాంధ్ర - నెల్లూరు: పొట్టేపలెం కలుజు వద్ద భారతీ య జనతా యువ మొర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలుజు పై బిజేవైఎం నా యకులు కూర్చొని నిరసన వ్యక్తం చేశా రు. సోమశిల డ్యాము నుండి వచ్చే నీరు రోడ్డుపైన ప్రవహించడం వలన ఆ రోడ్డు మొత్తం పాచితో నిండిన కారణంగా బైకులు, ఆటోలు, కారులు మొదలగు వాహన దారులు జారి పడి వాహన దారుల ప్రాణాలకు అపాయం జరుగుతోందన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌కి నతి పత్రం అందించారు. యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 50 గ్రామాల ప్రజలు నిత్యం రవాణా చేసే మార్గం పొట్టిపాళెం కలుజు రోడ్డు. సరైన రవాణా సౌకర్యం లేక జరుగుతున్న యాక్సిడెంట్ల వల్ల వాహనదారులు, మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రజల క్షేమం కోసం ప్రభుత్వం వెంటనే వంతెన నిర్మాణం చేపట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యువమోర్చ జిల్లా కార్యదర్శి హర్ష వర్ధన్, కోశాధికారి సాయి, బుచ్చి మండల అధ్యక్షుడు పెంచలకృష్ణ, బిజెపి నాయకులు రాము ప్రసన్న, ప్రసాద్, కమల్, కార్తిక్,మధు పాల్గొన్నారు.

పెంచల కోనలో వసంతోత్సవాల సందర్భంగా నిత్యహోమం, హింస వాహన సేవ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం లో వెలసి వున్న పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థా నం లో శ్రీవారి వసంతోత్స వాల సందర్భంగా బుధవారం ఉదయం 8గంటలకు విశేష పూజలు, అగ్ని రాధన ఉదయం 10గంట లకు స్నపన తిరు మంజనం, సాయంత్రం 5గంటల లకు నిత్యా హోమం విశేష పూజలు, సాయం త్రం7గంటలకు హంసవాహన సేవలు ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితుల మంత్రోచ్చారణ ల తో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలగా పీర్ల పార్థసారథి- వసంత కుమా రి ఆదురుపల్లి వారు, గోమసాని వేణు- రాధా , శ్రీరస్తు షాపింగ్ మాల్, మారుతి నగర్, పొదలకూరు వారు నిర్వహించారని, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారికె.జనార్ధన్ రెడ్డి తెలి యజేసారు.

ఎంపీ ఆదాలను కలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొత్తగా ఎన్నికైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని ఆయన నివాసంలో బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు నిచ్చి ప్రచారం చేసినందుకుగాను కృతజ్ఞత ప్రకటించారు. వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించి, ఎంపీ ఆదాలకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి ఎంపీ ఆదాల శుభాకాంక్షలు తెలిపారు.

లబ్ధిదారులకు కరెంటు మీటర్లు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మామిడిపూడి జగనన్న కాలనీ లబ్దిదారులకు బుధవారం విద్యుత్ మీటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు పద్మనాభరెడ్డి, సర్పంచ్ కాకి మస్తానమ్మ, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ గౌస్ లు మాట్లాడుతూ జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇల్లు నిర్మాణం పూర్తి కావచ్చా యన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో, మండల పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో కాలనీల నిర్మాణం త్వరితన నిర్మాణం పూర్తవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు కోలాటం రామారావు, పసుపులేటి శ్రీకాంత్, గుమ్మడి శ్రీధర్, మాచిరెడ్డి రాజారెడ్డి, షేక్ రహమద్ బాషా, లైన్మెన్ రియాజ్ పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లకు సామాగ్రి అందజేత

విశాలాంధ్ర- లింగసముద్రం: స్థానిక వైసీపీ కార్యాలయంలో మండల పరిధిలోని సచివాలయ కన్వీనర్లకు మండల పార్టీ కన్వీనర్ తిరుపతిరెడ్డి జెఎసిఎస్ కన్వీనర్ వరి కోటి కృష్ణారెడ్డి 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమానికి సంబంధించిన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ప్రతి నివాసానికి తీసుకెళ్లి ప్రజలకు ముఖ్యమంత్రి అందిస్తున్న సహాయ సహకారాలు గురించి అవగాహన కల్పించి రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఐక్యంగా ముందుకు సాగుదామని అన్నారు.

వీణా విజయరామరాజుకు ఘన నివాళులు

విశాలాంధ్ర- కందుకూరు: ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం ఎస్టియు ఉపాధ్యాయ ఉద్యోగ పితామహులు వీణా విజయరామరాజు వర్ధం, దళిత జన బాంధవుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జయంతి కార్యక్రమాలు ఎస్టియు కందుకూర్ జోన్ అధ్యక్షులు గద్దగుంట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా చేసిన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నేటి ఉపాధ్యాయ లోకానికి వీణ విజయరామరాజు ఆదర్శమని, వారి సేవలను కొనియాడారు. రాష్ట్ర ఎన్నికల ట్రిబ్యునల్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రావు జీవితం నేటి తరానికి ఆదర్శమని, వారి ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని చెప్పటం జరిగినది. ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు వీణా విజయరామరాజు గురించి మాట్లాడుతూ ఆనాడు నిర్బంధాలు, ఉద్యమంలో పాల్గొంటే సర్వీసు నుంచి తొలగించే రోజులలో ఉద్యమాన్ని నడిపి సమస్యలను సాధించిన మహోన్నత వ్యక్తి అని చెప్పటం జరిగినది. రాష్ట్ర కౌన్సిలర్ పి కృష్ణయ్య స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు రావు గురించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి అనుగారిన వర్గాల అభ్యుదయ అభివృద్ధికి పాటుపడ్డరని వివరించారు. రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు కామ్రేడ్ వీణ విజయరామరాజు గురించి మాట్లాడుతూ తన ప్రస్థానాన్ని కడప జిల్లా వేంపల్లి నుంచి ఉమ్మడిఆంధ్ర ప్రదేశ్ వరకు ఎస్టియూ వ్యాప్తికి తన తుది శ్వాస వరకు ఎస్టియూ అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి అని మాట్లాడారు. ప్రకాశం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేకన మోహన్ రావు డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు గురించి మాట్లాడుతూ చిన్నతనంలో తండ్రిని కోల్పోయినప్పటికీ బెనారస్, విశ్వవిద్యాలయాల నుండి విద్యనభ్యసించి అందరికీ ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని అని మాట్లాడారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం వైస్ చైర్మన్ ముల్లూరు మల్లికార్జున కామ్రేడ్ వీణా విజయరామరాజు గురించి మాట్లాడుతూ 1964-70 మధ్యకాలంలో శాసనమండలి సభ్యులుగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల తన వాణిని, బాణీని బలంగా వినిపించి, సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేసిన మార్గదర్శిగా ఉన్న వ్యక్తి అని మాట్లాడారు.సీపీఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు 40 సంవత్సరాలు పార్లమెంటు సభ్యులుగా, వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా పనిచేసిన మహోన్నత వ్యక్తి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని మాట్లాడారు. చివరిగా నాగిశెట్టి మాల్యాద్రి మాట్లాడుతూ వీణ విజయరామరాజు మానస పుత్రిక ఉపాధ్యాయ వాణి ప్రతి ఉపాధ్యాయుడు చదివినప్పుడే ఆయన జీవితం మనకు ఆదర్శం, ఆశయాన సాధనలో మనమందరం భాగస్వాములు కాగలరని చెప్పటం జరిగినది. ఈ కార్యక్రమంలో వివి పాలెం మండల అధ్యక్షుడు కే శ్రీనివాసులు, కేపీ జాన్సన్‌బీ గుడ్లూరు మండల అధ్యక్షులు కందుల శ్రీను వాసులు, లింగసముద్రం మండల అధ్యక్షులు ఎస్ కే బాబు,కందుకూరు మండల ఆర్థిక కార్యదర్శి కోటు మధు, ఎస్టియూ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రజావేదిక జరుగు తుందని ఎంపిడిఓ రఫీక్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీలలోప్రతి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందాలు గత వారం రోజులుగా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి గ్రామసభలు నిర్వహిం చారని తెలిపారు. ఈ క్రమంలో మండలంలోని మండలప్రజా పరిషత్ కార్యా లయ ఆవరణలో గ్రామాలలో ఉపాధి హామీ పనులలో గుర్తిం చిన విషయాలపై ప్రజా వేదిక జరుగుతుందని ఈ కార్యక్రమానికి జెడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కోఆప్షన్ మెంబరు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ తెలిపారు.

అటెండరు కుటుంబ సభ్యులకు మేకపాటి పరామర్శ

విశాలాంధ్ర- ఉదయగిరి: పట్టణం లోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కన్నె మరకల పెంచలయ్య(61) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. స్థానిక పంచా యతీరాజ్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తు న్నారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అకస్మా త్తుగా కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. స్థానిక శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఓదార్చి సానుభూతి వ్యక్తపరిచారు.

ఒక వ్యక్తికి అభిమాని అయితే చప్పట్లు కొడతాం..ఈలలు వేస్తాం: గుంజి

విశాలాంధ్ర -మనుబోలు: ఒక వ్యక్తి వ్యక్తిత్వానికి అభిమాని అయితే, చప్పట్లు కొడతాం విలు వలు వేస్తామని సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజ రమేష్ పేర్కొన్నారు. అదే ఒక వ్యక్తి వ్యక్తిత్వానికి అభిమాని అయితే ఆయన వెనక నడవాల నిపిస్తుంది. పక్కనుండి పరిగెత్తాల నిపిస్తుంది. ప్రొటెక్ట్ చేయాలని పిస్తుంది. జిందాబాద్ లు కొట్టాలనిపిస్తుంది..ముందు నిలబడి మేమున్నాం.. అన్న అని గట్టిగా అరవాలనిపిస్తుంది అన్నారు. అలాంటి వ్యక్తిత్వం ఉన్న నాయకుడే మా మంచి మనసున్న మన మంత్రి కాకాణి అని ఇలాంటి నాయకుడు మనకు దొరకటం మన సర్వేపల్లి ప్రజలు చేసుకున్న అదృష్టం అని గర్వంగా చెపుతు న్నామ న్నారు. ఆ చిరునవ్వే ఎందరో అన్నార్తులకు ఆకలి తీరుస్తుంది, ఆపద లో ఉన్నవాళ్ళని ఆదుకొంటుంది, అన్నివేళలా మీకు నేనున్నా నని చాటి చెబుతున్నది ఆ చిరు నవ్వు..మన సర్వేపల్లి నియో జకవర్గంలో అందుకే ఆ చిరునవ్వును ఉంచడానికి..మనం అందరం చేయి చేయి కలుపుదాం.. కాకాని అన్నకి రక్షణగా నిలబడదాం.. మళ్ళీ ముచ్చ టగా మూడోసారి గెలిపించుకుందా మన్నారు. మాకొ రకం మీకో రకం న్యాయం చేసే వ్యక్తి కాదు.. మన మంత్రి కాకాణి..అందరినీ సమంగా చూసే మనస్తత్వం మనమంతా కాకాణి అన్న కుటుంబం 'జై.కాకాణి.. జై జై కాకాణి...' అన్నారు.

అయ్యప్ప దేవాలయంలో వార్షిక జయంతి ఉత్సవం

విశాలాంధ్ర - నెల్లూరు: సిటీ: నగరంలోని వేదయ పా లెం అయ్యప్ప స్వామి వారి దేవ స్థానంలో కేరళ సంప్రదాయ ఫల్గుణి ఉత్తర నక్షత్ర సందర్భం గా బుధవారం అయ్యప్ప స్వామి వారి వార్షిక జయంతి ఉత్సవం నిర్వహించారు. తొలుత గణపతి హోమం అయ్యప్ప స్వామివారికి నెయ్యభిషేకం, పంచామృ తాభిషేకం, పుష్పాభిషేకం ,అర్చనలు ,మహా హారతి నిర్వహించారు .ఈ కార్యక్రమం ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గద్దం రత్నయ్య,కత్తి మోహన్ రావు, బి నరేందర్ రెడ్డి, బొమ్మిశెట్టి నాగేశ్వరరావు,పీ టీ జగన్నాథం, బొగ్గుల మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ మేల్శాంతి పూజలు నిర్వహించారు.

నమ్మకానికి, విలువలకి విశ్వసనీయతకీ మారుపేరు రామోజీరావు
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నమ్మకానికి, విలువలకి, విశ్వసనీయతకీ మారుపేరు రామోజీరావు అటువంటి వ్యక్తిపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో సీఐడీ పోలీసులు చేస్తున్న వేట దారుణం. అనిరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు బుధవారం నెల్లూరులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు లేకుండా రామోజీరావు పై ఇంత దారుణంగా వ్యవహరించరు.మార్గదర్శి చిట్ ఫండ్స్ లో మాకుఅన్యాయం జరిగింది.. అని ఏ ఒక్కరు ఫిర్యాదు చేయలేదు.ఒక శాసన సభ్యుడిగా రామోజీరావుపై జరుగుతున్న వేటని ఖండిస్తున్నా.నిజంగా అక్రమాలు జరిగి ఉంటే కోర్టుకి ఆధారాలు, సాక్షాలు ఇచ్చి ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకెళ్లాలి.బట్టకాల్చి నెత్తిమీద వేసేరీతిలోరామోజీరావునివెంటాడుతున్నారుఇకనైనా న్యాయంగా వెళ్లమని సీఎం జగన్ మోహన్ రెడ్డి సీఐడీ అధికారులకి ఆదేశాలు ఇవ్వండి.పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేవిధంగా ఏపీ సీఐడీ అధికారులు వ్యవహరిస్తున్నారు.ఇప్పుడు దీనికి ఫుల్ స్టాప్ పెట్టకుంటే భవిష్యత్ లోఇంకా అనేక మందిపై వేధింపులు మొదలవుతాయి. అతిపెద్ద పారిశ్రామిక వేత్త అదానిపై చిన్న వార్త వస్తే షేర్లు పడిపోయాయి, ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు. మార్గదర్శిపై ఇంతటి వేధింపులు చేస్తుంటే ఒక్క డిపాజిట్ దారుడు కూడా తమ డబ్బు తిరిగి ఇవ్వాలని మార్గదర్శి వైపు వెళ్ళలేదు. అంటే మార్గదర్శి అనేది ఎంత నమ్మకం అనేది గుర్తించాలి. రాజకీయ కక్షలు కారణంగా కొన్ని పత్రికలకుయాడ్లు ఇవ్వకపోతే ఆ సంస్థలు మూతపడతాయా. వేధింపుల ద్వారా మీడియా స్వేచ్ఛని హరించాలని చూడడం హాస్యాస్పదం. పద్మ విభూషణ్ అందుకున్న రామోజీరావు పై వేధింపులపై కేంద్రం కలగజేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీని కోరుతున్నా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, నాయకులతో సమీక్ష

విశాలాంధ్ర-రాపూరు: ఈనెల 7 వ తేదీ శుక్రవారం రాష్ట్ర వ్యా ప్తంగా 175 నియోజకవర్గాల్లో ప్రారంభం కానున్న 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం తిరుపతి జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో విజయవంతం చేయాలని వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజ కవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. రాపూరు మండలం లోని రాపూరు మేజర్ పంచాయతీ లోని మద్దెలమడుగు తెలుగు గంగ అతిథి గృహంలో బుధవారం మధ్యాహ్నం 1గంట కు ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ తో కలిసి మండల సచివాల యల కన్వీనర్లు తో, గృహసార థులుతో,మండల నాయకుల తో,అన్నిగ్రామాల వైఎస్ ఆర్ సిపి నాయకులతో మండల జెసిఎస్ ఇంచార్జ్ డి.ఎల్. నారా యణ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనం తరం మీడియా సమావేశం లో నేదురుమల్లి రామకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జ రగనున్న జగనన్నే మా భవిష త్తు కార్యక్రమాన్ని గృహ సారథు లు ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభు త్వం ఇచ్చిన హామీలను ఎలా మాట తప్పిందో వివరిస్తూ, జగ న్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముం దు ఇచ్చిన వాగ్దానాలు అధికా రంలోకి వచ్చిన తరువాత 98 శాతం నెరవేర్చిన విధానం, ప్రజ లకు అమలు చేసిన పథకాల వివరాలను గృహ సారథులు ప్ర తి ఇంటికి వెళ్లి 20 నిముషాలు మమేకమై వివరించాలన్నారు.14 రోజుల పాటు ఐదు లక్షల మంది గృహ సారథులు ప్రజలను కలిసి వారి ఇంటికి, సెల్ ఫోన్ లకు జగన్మోహన్ రెడ్డి

ఫోటో స్టికర్‌లను అంటించాల న్నారు. సూచనలు, సలహాలు ఇచ్చారు. అనం తరం జగనన్న మా భవిష్యత్ బ్రోచర్ ఆవిష్క రించాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ రైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచ లకోన దేవస్థాన పాలకవర్గ మా జీ చెర్మన్, ప్రస్తుత రాపూరు మం డల వ్యవసాయ సలహా మండ లి చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, రాపూరు మండల సీనియర్ వైసిపి నాయకులు, శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, కలువాయి మండల ప్రముఖ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి రాపూరు పంచాయతీ కన్వీనర్లు మాదమలపిచ్చిరెడ్డి, దమ్మాయి రమణయ్య,ఎస్ టి,ఎస్ సి,బిసి మైనారిటీ యునైటెడ్ ఫోరం జి ల్లా అధ్యక్షురాలు, సచివాలయ కన్వీనర్,మేజర్ పంచాయతీ 7వ వార్డు సభ్యులు సయ్యద్ అరీఫా,మండల నాయకులు సైదాపురం మండల వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, బొజ్జన పల్లి పుట్టాం రెడ్డి కృష్ణా రెడ్డి,నాయకులు దాసరి రమ ణయ్య,రాపూరుషాది మంజిల్ చెర్మన్ గౌస్ పీర్, ఉపాధ్యక్షు లు చిన్న మస్తాన్, ఈద్గా (ముస్లీం ప్రార్ధనామందిరం)చెర్మన్ బాబు (కోకిల)ఏటూరి విజయ శేఖర్ రెడ్డి,మండల నాయకులు అన్ని గ్రామాల నాయకులు, సచివాల యాల కన్వీనర్లు, గృహసారధు లు పాల్గొన్నారు.

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సిపిఐ , సిపిఎం నాయకుల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మతోన్మాద ముసుగులో దేశాన్ని కార్పొరేట్లకు దోచి పెడుతున్న బిజెపి విధానాలపై జరిగే ప్రచార క్యాంపెయిన్‌ను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్)జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బుధవారం బాలాజీ నగర్ లోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను, ప్రజాస్వామిక విలువలను, స్వేచ్ఛను కాలరాస్తున్నారని అన్నారు. ప్రశ్నించే గొంతులను దేశద్రోహ చట్టాల పేరుతో అణచివేతకు పాల్పడుతున్నారని , ప్రతిపక్షాలను సిబిఐ, ఈడిలను ప్రయోగించి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు పెరుగు తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను, వనరులను అప్పనంగా కార్పొరేట్లకు కట్టబెడుతు న్నారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రోజు వారి పెంచుతున్నారని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. అదాని, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్న వైనాన్ని హిండెన్ బర్గ్ ఆధారాలతో బయటపెట్టినప్పటికీ పార్లమెంటు లో ప్రధాని మౌనం పాటిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం బిజెపి విధా నాలకు వంత పాడుతున్నారన్నారు. ప్రత్యేక హోదా, పోలవరానికి నిధులు, విభజన చట్ట హామీలు అమలు చేయని బిజెపి ప్రభుత్వంపై పోరాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బిజెపికి సాగిలా పడడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రాన్ని సంస్కరణలకు ప్రయోగశాలగా జగన్మోహన్ రెడ్డి మార్చేస్తు న్నార న్నారు. త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, నేలటూరు జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ప్రైవేటీ కరిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని నౌకాశ్రయాలన్నింటిని అదానీ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పు తున్నారన్నారు. బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం చేపట్టిన ప్రచార కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు వి.రామరాజు,సిరాజ్, రమణయ్య, సిపిఎం నాయకులు ఎం మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు, చంద్ర రాజగోపాల్, కె.అజయ్ కుమార్ కత్తి శ్రీనివాసులు, జినాగేశ్వరరావు, మస్తానబి, శ్రీరాములు, చంద్రమౌళి పాల్గొన్నారు.

గొప్ప మానవతావాది బాబు జగ్జీవన్ రామ్
- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సమాజంలో అసమానతలు రూపుమాపి, ప్రతి ఒక్కరూ సమైక్యంగా జీవించాలనే లక్ష్యంతో సమాజాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప దార్శనికుడు, మానవతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నెల్లూరు వేదాయపాలెం కూడలిలోని ఆయన విగ్రహానికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ తో కలిసి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మంత్రి వర్గంలో అత్యంత చిన్న వయసులోనే చేరి, భారతదేశానికి విశేష సేవలు అందించిన వారిలో అగ్రగణ్యుడు బాబు జగజ్జీవన్ రామ్ అని, దేశానికి ఉప ప్రధానిగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా ఆయన సేవలు చిరస్మరణీయమని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోని ప్రజలందరూ కలిసిమెలిసి ఎలాంటి అంతరాలు లేకుండా జీవించేందుకు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువ లేని దన్నారు. ప్రతి ఒక్క రు కూడా ఆ మహనీయుని అడుగుజా డల్లో పయనించి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని మంత్రి పిలుపు నిచ్చా రు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అణ గారిన వర్గాల కోసం కృషి చేసి న గొప్ప మానవతావాది జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితం స్ఫూర్తి దాయకమన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ దేశానికి ఎంతో సేవ చేశారని, ఆయనను స్మరించుకోవడం మనందరి బాధ్యతగా గుర్తెరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యిమ్మానురి వెంకటయ్య, ఆర్డీఓ మలోల, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు కేసి పెంచలయ్య, కుడుముల సుబ్బారావు పాల్గొన్నారు.

చుక్కల భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బిట్రగుంట:బోగోలు మండలం లో ని ఐదు వేల మంది రైతులకు లబ్ధి చేకూరేలా 2700 ఎకరాలలో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న చుక్కల భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని ఇకపై రైతులు కుటుంబ పరమైన ఆర్థిక లావాదేవీలకు రిజిస్ట్రేషన్లకు ఎలాంటి ఢోకాలేదని కావలి శాసన సభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బోగోలులో అన్నారు. వైయస్సార్ ఆసరా మూడవ విడత చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వం తప్పిదాలతో చుక్కల భూముల కింద నమోదైన పొలాలు విక్రయ, విని మయాలకు నోచుకోక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఈ ఏడాది మార్చి 31వ తేదీన జీవో నెంబర్163తో చుక్కల భూములను రద్దు చేసి రైతులు ఎదుర్కొంటున్న సుదీర్ఘ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. జగనన్న శాశ్విత భూహక్కు భూరక్ష పథకం కింద మండలంలోని సాంబశివపురం, మల్లాయపాలెం, తాళ్లూరులోని రైతులకుపట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శీనానాయక్ తహశీల్దార్ లక్ష్మీనారాయణ వైసీపీ కన్వీనర్ వీరరఘు ఎంపీపీ, జడ్పిటిసి ఇతర ప్రజాప్రతి నిధులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బాబుజగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర - కావలి: పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణ యోధు డు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భం గా కావలిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు ఆరుమ్లురు సుబ్రమణ్యం పూల మాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1935 లో అంటరాని వారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపించారన్నారు. బీహర్ లోని వెనుక బడిన వర్గాల నుండి 1937లో బీహర్ శాసన సభకు ఎన్నికయ్యారన్నారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్లు పాటు వివిధ మంత్రి పదవులు ఉప ప్రధానిగా వ్యవహరిం చారన్నారు. భారత దేశంలో హరిత విప్లవం భారత వ్యవసాయం ఆధునికరించడంలో 1974లో కరువు, ఆహార సంక్షోభం సంభవించి నప్పుడు నివారించడానికి నాంది పలికారని పేర్కొన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ఎంతో మంది పేదల ఆకలి తీర్చిన మానవతావాది బాబు జగ్జీవన్ రామ్ భారత దేశంలో బ్రిటిష్ వలసవాద సంకెళ్లు తెంపి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని సామాజిక, సమానత్వం స్వేచ్ఛ కోసం, అంటరానితనం నిర్మూలనకు జీవితాంత కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.

విశాలాంధ్ర -కందుకూరు: సమా నత్వం కోసం యోధు డు బాబు జగజ్జీవన్ అని కందుకూరు నియో జకవర్గం సిపిఐ కార్యదర్శి బి. సురేష్ బాబు అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పా ల్గొన్నారు.

విశాలాంధ్ర- కందుకూరు : దళిత ముద్దుబిడ్డ , భారత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు కందుకూరు నియోజకవర్గంలో టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ముందు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం టౌన్ చర్చి దగ్గర ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య , ఎస్సీ సెల్ కందుకూరు నియోజకవర్గం అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు , క్రిస్టియన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి , పట్టణ ఎస్సీ అధ్యక్షులు పులి నాగరాజు , కందుకూరు మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు ధారా శ్రీనివాసులు , కందుకూరు పట్టణ తెలుగుమహిళ కార్యనిర్వాహక కార్యదర్శి కంసాని మయూరి , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మణికే మాల్యాద్రి , ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి ఉచ్చులూరి సుకుమార్ , బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు , ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ , తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వలేటివారి పాలెం: దళిత జాతి ముద్దుబిడ్డ, స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతిని వలేటివారిపాలెం మండలం టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి గురజాల బెంజిమెన్, మండల తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, వలేటివారిపాలెం గ్రామ సర్పంచి సాదు శ్రీలత, వలేటివారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని ఆంజనేయులు, ప్రముఖ అడ్వకేట్ ప్రగడ శ్రీనివాసరావు, నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి లింగాబత్తిన మాలాద్రి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు జడ రవీంద్ర, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి దువ్వూరి రమేష్, కూదలి భాస్కర్, మండల తెలుగు యువత కార్యదర్శి లింగా బత్తిన బాబురావు, శనివారపు మాల్యాద్రి, సుబ్బారెడ్డి, సాదు చెన్నకేశవులు, ఎండ్లూరి అంజయ్య పాల్గొన్నారు.



విశాలాంధ్ర- కందుకూరు: బాబు జగజ్జీవన్ జీవితం నేటి తరాలకు ఆదర్శమని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని మనుషుల మధ్య తారతమ్యాలను తుడిచి పెట్టేందుకు ఆయన నిర్విరామంగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బిటిఏ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు నగరం లోని బొల్లినేని ఎదురుగా ఉన్న పాఠశాల లో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్115 వ జయంతి వేడుకలు బిటిఏ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ అధ్యక్ష తన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిటిఏ వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణు గోపాల్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఆది నారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఊట్ల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు , అదనపు ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ , నెల్లూ రు నగర ప్రధాన కార్యదర్శి కోలకిరణ్ ,సివి నాగరాజ్ ,మాధవ ,కొమ్మల కిష్టయ్య, ఎరుకలయ్య మల్లికార్జున , మురళి యేసయ్య , సత్యానంద్ ,రాజకుమార్ ,రమేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 115వ జయంతి వేడుకలు బుధవారం ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ దేశానికి సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-లింగసముద్రం :భారతీయ దళిత వర్గాల పెన్నిధి, దళిత జాతి ముద్దుబిడ్డ స్వాతం త్ర సమరయోధుడు దళిత వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతిని మండలం టిడిపి కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూరి మెట్ల మాల్యాద్రి, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ బొల్లినేని నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంగులూరి కొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి మునలయ్య, మండల ఉపాధ్యక్షుడు నారి బోయిన నారాయణ, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడే సురేష్, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, మండల ట్రెజరర్ అడపా నరసయ్య, మండల రైతు సంఘం అధ్యక్షుడు మద్దెల రామారావు,కామినేని ప్రసాదు, కిలారి వెంకటేశ్వర్లు, కిలారి కొండయ్య సయ్యద్ రఫీ ,ముప్పరాజు వెంకటేశ్వర్లు, పంగా పోల్ రెడ్డి , బోయల కొండప నాయుడు ఏ.రంగయ్య ,జడ అబ్రహం, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, మార్తాటి రవి, కన్నెప ల్లి సురేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆర్డీవో శీనన్నాయక్‌తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షు రాలు మేకల సుజాత, జడ్పిటిసి మద్దిబోయిన కీర్తన, గ్రామ సర్పంచులు ప్రజాప్రతి నిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మనుబోలు: భారతీయ దళిత వర్గాల పెన్ని ధి, దళిత జాతి ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు, దళిత వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన మహనీయుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతిని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సీని యర్ అసిస్టెంట్ అమీర్ బాష, మండల సర్వే గోపికృష్ణ, జూని యర్ అసిస్టెంట్ సీనయ్య పాల్గొ న్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పిఓపిఆర్డి రమణ, సూపరింటెండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ హరి రెడ్డి ,పంచాయతీ సెక్రెటర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కలువాయి :అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించు కొని తహశీల్దార్ పసుపు లేటి సుబ్రహ్మ ణ్యం తహశీల్దా ర్ కార్యాల యం లో చిత్రపటానికి పూల మాలలు వేసి నివా ళులు అర్పిం చా రు. ఆయన మాట్లా డుతూ ఆనాటి సమాజంలో చదువుకు దూ రమై దుర్భర జీవితాన్ని గడుపు తున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్ర మించిన సంస్కరణల స్వాతంత్ర్య సమరయోధుడు దళిత బిడ్డ, సంఘ సంస్కర్త, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కొండాపురం: మండలం లోని సమానత్వం కోసం యోధుడు బాబు జగజ్జీవన్ రావు అని . బాబు జగజ్జీవన్ రామ్ 16వ జయంతి సందర్భంగా ఆయన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. బాబు జగజ్జీవన్ రావు 40 సంవత్సరాలు పార్లమెంటు సభ్యులుగా, వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా పనిచేసిన మహోన్నత వ్యక్తి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- లింగసముద్రం : మాజీ ఉప ప్రధాని దళిత ముద్దుబిడ్డ , డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 115 వ జయంతి వేడుకలు లింగసముద్రం వైసీపీ కార్యాలయంలో వైసీపీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి ఆధ్వర్యం లో బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో మండల జెసిఎస్ కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డి సర్పంచి పులి రాఘవులు కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె షఫీ ఎంపీటీసీ దగ్గు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళా సాధికారత కుపెద్దపీట: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలోని 750 స్వయం సహాయక సంఘాలకు ఐదుకోట్ల 56 లక్షల రూపాయలు చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి శ్రీకారంచుట్టారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైయస్సార్ ఆసరా మూడవ విడత చెక్కుల పంపిణీకి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల ఆర్థిక స్వావలంబ నకు, మహిళా సాధికారతకు పెద్దపీట వేశారన్నారు. తనపాద యాత్రలో చెప్పిన విధంగా స్వయం సహాయక సంఘాల రుణాల వడ్డీ మాఫీ చేయడంతో పాటు మూడవ విడత వైయస్సార్ ఆసరా కింద ఒక్కబోగోలు మండలంలోనే7875మందికిలబ్ధి చేకూరేలా 5కోట్ల56లక్షల రూపాయలు మంజూరు చేశా రన్నారు. లబ్ధిపొందినప్రతి మహిళ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్నవ్యత్యాసాన్ని గుర్తిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శీననాయక్, ఎంపీపీ మేకల సుజాత, జడ్పిటిసి కీర్తన , మండల కన్వీనర్ వీరరఘు, ఎంపీడీవో గోవిందరావు, తహాశీల్దారు లక్ష్మీనారాయణ , ఏపిఎం నాగమణి, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వీధిలైట్లకు మరమ్మతులు

విశాలాంధ్ర-కందుకూరు: మండలంలోని విక్కిరాల పేట గ్రామంలో మరమ్మతులకు గురైన వీధిలైట్లును గుర్తించి మరమ్మతులు చేయిం చినట్లు గ్రామ సర్పంచ్ గంగవరపు సునంద తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల ఉరుములతో కూడిన వర్షాలకు వీధిలైట్లు మరమ్మతులకు గురి అయ్యాయన్ని తెలిపారు. గ్రామస్థులు రాత్రి సమయాలలో రాకపోకలు చేయాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ దృష్టికి తీసుకుని వచ్చారని చెప్పారు. వీధిలైట్లకు మరమ్మతులు చేయటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అధికార ప్రతినిధి గంగవరపు వెంకట్రావు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం
-రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకుల ధ్వజం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: లబ్ధిదారు లు ఎదుర్కొంటున్న జగనన్న కాలనీ, డిట్కో గృహాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే ఉద్యమిస్తామని, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్. మున్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక వెంకటేశ్వరపురం జనార్ధన్ రెడ్డి కాలనీలోని ఏఐవైఎఫ్ శాఖ కార్యా లయంలో గృహాల లబ్ధిదారులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నవరత్నాలలో భాగమైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కల నెరవేరస్తానని ప్రభుత్వ నినాదమని తెలిపారు. గత ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి జగన్ సొంతింటి కల మాటను తప్పారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడి సుమారు నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ, లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ఇళ్లను స్వాధీనం పరచలేదని ఆరోపించారు. త్వరలో లబ్ధిదారులకు గృహాలను అందజేస్తామని భోగి, తదితర పండగలకు లబ్ధిదారులకు ఇవ్వనున్నామని చెప్పిన ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఎద్దేవా చేశారు. నిత్యావసర సరుకులు ఆకాశాన్ని అంటాయని, పెట్రోల్, డీజిల్ ధరలు మండిపోతున్నాయని, దాంతో పేద మధ్యతరగతి ప్రజల జీవనమే కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితోపాటు ఇసుక, కంకర, సిమెంట్ ధరలు కూడా మన రీతిలో పెరిగాయన్నారు. ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ముఖ్యంగా డిట్కో ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే రూ.80 వేలు చాలదని, నిర్మాణానికి సరిపడ అదనపు నగదును లబ్ధిదారులకు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. గృహాలు దాదాపు 90 శాతం మాత్రమే పూర్తయ్యాయని, పూర్తిస్థాయిలో గ్రహాల నిర్మాణాలు చేపట్టి, మౌనిక వసతులతో కలిపి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న గృహాల సమస్యలు పరిష్కరించి, లబ్ధిదారులకు త్వరతిగతిన ఇచ్చేయాల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు సర్దార్, సుల్తాన్, కరిముల్లా పాల్గొన్నారు.

కిరణ్ కుమార్ కు డాక్టరేట్

విశాలాంధ్ర-నెల్లూరు: తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి, విడవలూరు డిగ్రీ కళాశాలలో లైబ్రేరియన్ గా పనిచేస్తున్న ఈదూరి కిరణ్ కుమార్ డాక్టరేట్ పొందినట్లు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ నుంచి యుటిలైజేషన్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ ఇన్ గవర్నమెంట్, అండ్ ఎయిడెడ్ డిగ్రీ కాలేజెస్ ఇన్ నెల్లూరు డిస్ట్రిక్ట్, ఆంధ్ర ప్రదేశ్, ఏ స్టడీ అనే అంశం పై డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. ప్రొఫెసర్ ఐ.చంద్రయ్య పర్యవేక్షణలో పరిశోధక గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినందుకు డాక్టరేట్ ప్రదానం చేశారని తెలిపారు. కిరణ్ కుమార్ పలు జాతీయ అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధనా వ్యాసాలను ప్రచురించినట్లు తెలిపారు. కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు లైబ్రేరియన్ ఈదూరి కిరణ్ కుమార్ ను అభినందించారని తెలిపారు.

వైభవంగా సీతారాముల గ్రామోత్సవం
-భక్తిశ్రద్ధలతో పూజలు- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-అనుమసముద్రం పేట: ఎస్ పేట మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సీతారాముల గ్రామోత్సవాలు ఉభయ దాతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. హసనాపురం గ్రామంలో ఉభయ దాతలు తొగట వీర క్షత్రియులు (చేనేత కార్మికులు) ఆధ్వర్యంలో సీతారాముల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామం లోని కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వ హించారు. గరుడ వాహనంపై సీతారాములు ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి ఉత్సవం నిర్వ హించారు. గ్రామంలోని అన్ని వీధులలో స్వామి అమ్మవారలు విహరించారు. భక్తులకు సాక్షాత్క రించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు గ్రామస్థులను అలరించాయి.

కాజల్ అగర్వాల్ గెస్ట్ గా సూపర్ క్వీన్ 2 ప్రారంభోత్సవం ఈ ఆదివారం జీ తెలుగులో!

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న పదిమంది నటీమణులతో 'సూపర్ క్వీన్' అనే రియాలిటీ షోను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల అపూర్వ ఆదరణతో విజయవంతమైన ఈ రియాలిటీ షో రెండో సీజన్ మరోసారి మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు వినోదం పంచుతూనే టైటిల్ కోసం పదిమంది మహిళామణుల మధ్య జరిగే పోరాటమే సూపర్ క్వీన్ 2. ఏప్రిల్ 09న మధ్యాహ్నం 12 గంటలకు టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుంది. సూపర్ క్వీన్ 2, ఏప్రిల్ 16 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, మీ జీ తెలుగులో!..ఈ సీజన్లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహాసిని వంటి బుల్లితెర నటీమణులతోపాటు తన డ్యాన్స్తో అభిమానులను సంపాదించుకున్న కండక్టర్ ఝాన్సీ కిరీటం కోసం పోటీపడనుంది. ప్రతిభ, ఆత్మవిశ్వాసం, పోటీతత్వం గల ఈ పదిమంది మహిళామణులు తామేంటో నిరూపించు కునేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఈకార్యక్రమానికి ఎవర్‌గ్రీన్ ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ మాచిరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. జీ తెలుగు సూపర్ క్వీన్ 2 రియాలిటీ షో మాత్రమే కాదు.. మహిళా శక్తికి జరిగే పట్టాభిషేకం. వినోదభరితమైన టాస్కు, స్ఫూర్తివంతమైన ప్రదర్శనలతో షో ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగుతుంది. జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని విజయపథంలో నిలిచిన పదిమంది మహిళల ప్రయాణం మరెందరో మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలవనుంది. సూపర్ క్వీన్ 2 టైటిల్ కోసం జరిగే సమరాన్ని ఆరంభిం చేందుకు టాలీవుడ్ సూపర్ క్వీన్ కాజల్ అగర్వాల్ అతిథిగా రాను న్నారు. ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, "ఈ ప్రపంచంలో ప్రతి మహిళ ఒక సూపర్ క్వీన్. 10 మంది మహిళలు అందం, తెలివితేటలతో పోటీపడే షో ప్రారంభోత్సవానికి రావడం చాలా ఆనందంగా ఉంది. సూపర్ క్వీన్ 2 ఒక ప్రత్యేకమైన వేదిక. మహిళలకు వారి నైపుణ్యాలు, సామర్థ్యాలను ప్రదర్శించ దానికి ఇదో చక్కని అవకాశం అందిస్తుంది. ఈ షో చూసేవారిలోనూ స్ఫూర్తి నింపుతుంది. ఈ వేడుకలో భాగమవడం నేను గౌరవంగా భావిస్తున్నాను. పోటీదారుల మధ్య జరిగే పోటీని చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అన్నారు. పదిమంది మహిళా మణుల మధ్య సాగే ఆసక్తికర సమరం ఏప్రిల్ 09 నుంచి, ప్రతి ఆదివారం మధ్యాహ్నం12 గంటలకు, మీజీ తెలుగులో వస్తుంది.

పొలానికి రూ.30 లక్షలు ఇచ్చానని ప్రమాణం చేస్తా
- సొంత వ్యవహారాన్ని రాజకీయం చేయొద్దు
- వైసీపీ నాయకులు సురేంద్ర

విశాలాంధ్ర-మనుబోలు: తనపై ఆరోపణలు చేసిన జెట్టి రామచంద్రారెడ్డికి పొలం తాలూకా 30 లక్షలు ఇచ్చానని మనుబోలమ్మ దేవాలయం వద్ద ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మనుబోలు మండలం వీరంపల్లి మాజీ సర్పంచ్ జెట్టి సురేందర్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం ఆయన మనుబోలు తహాశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తనపై మంగళవారం అక్రమంగా పొలం లాక్కున్నారని టిడిపి నాయకులు తమ అన్న అయిన జెట్టి రామచంద్రారెడ్డి చేసిన ఆరోపణలు ఎంత మాత్రం వాస్తవం లేదని ఖండించారు. తాను 30 లక్షల దబ్బులు ఇచ్చి పొలం తమ అన్న దగ్గర కొనుక్కున్నట్టు తన దగ్గర అగ్రిమెంట్ ఉందని మీడియా ముఖంగా చూపించారు. మనుబోలు గ్రామ దేవత ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని అలా కాదని నాపై ఆరోపణలు చేసిన వారు మనుబోలమ్మ దేవాలయం వద్ద ప్రమాణం చేయడానికి సిద్ధమా? అని ప్రశ్నించారు. సొంత విషయాలని రాజకీయాలు చేయొద్దని ఇతవు పలికారు. తన 30 లక్షలు తనకు ఇస్తే వారి పొలం వారికి అప్పగించడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. తమ తల్లిదండ్రులు తనను నీతి నిజాయితీగా పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ వెబ్ ల్యాండ్ లో అక్రమంగా ఎక్కించారు అన్న మాట అవాస్తమని ఖండించారు. మాఅన్న మా అన్న తో వచ్చిన నాయకులు ఎవరైనా సరే డబ్బులు ఇవ్వలేదని ప్రమాణం చేయగలరా అని సవాల్ విసిరారు. డబ్బులు ఇచ్చినట్లుగా అగ్రిమెంటు పాస్ పుస్తకాన్ని మీడియా ముఖంగా చూపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, వీరంపల్లి మాజీ ఉప సర్పంచ్ సీనయ్య, శ్రీనివాస్ యాదవ్ ముటోపల్లి వెంకటేశ్వర్లు, సుధీర్ రెడ్డి, పలగాని శేషారెడ్డి, యద్దలపూడి వెంకటసుబ్బయ్య యాదవ్, పొట్టేటి శ్రీనివాసులు, దబ్బుగుంట అనంతరావు యాదవ్, మనెమాల మురళి రెడ్డి, వెంకటేశ్వర్లు ,సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్ , రైతులు పాల్గొన్నారు.